జిల్లాలో 104 మద్యం షాపులు ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ

విశాలాంధ్ర -చిత్తూరు : జిల్లాలో 104 మంది మద్యం దుకాణాలు ఏర్పాటుకు మంగళవారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విలేక రులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల కాల పరిమితితో నూతన మద్యం విధానాన్ని ఖరారు చేసినట్టు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 104 మద్యం ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు వివరించారు. ఒక్కో దరఖాస్తుకు రెండు లక్షలు చొప్పున రీఫం డబుల్ రుసుం చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. దరఖాస్తులను ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విధానంలో స్వీకరించడం జరుగుతుందని, జిల్లావ్యాప్తంగా 8 ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో ఈ దరఖాస్తులను దాఖలు చేయవచ్చునని వివరించారు. జిల్లా వ్యాప్తంగా కార్పొరేషన్ పరిధిలో 14 షాపులు మున్సిపాలిటీల్లో 23 షాపులు, మండల ప్రాంతాల్లో 67 షాపులకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ షాపులకు రెండు సంవత్సరాలపాటు కాల పరిమితి ఉన్నట్టు తెలిపారు. దరఖాస్తుల ను ఈనెల తొమ్మిదో తేదీ వరకు స్వీకరించడం జరుగుతుందని, 11వ తేదీన జిల్లా కేంద్రంలోని చిత్తూరు షుగర్ ఫ్యాక్టరీ కళ్యాణ మండపంలో లాటరీ ద్వారా షాపులను కేటాయించడం జరుగుతుందన్నారు. గీత కార్మికులకు కేటాయించిన దుకాణాలకు త్వరలో నోటిఫికేషన్ జారీ చేస్తామని చెప్పారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అన్నిటిని క్రోడీకరించి షాపుల వారిగా లాటరీ తీయడం జరుగుతుందన్నారు. ఈనెల 12వ తేదీ నుంచి కొత్త మద్యం షాపులు ప్రారంభమవుతాయని చెప్పారు. విలేకరుల సమావేశంలో ఎక్సైజ్ డిసి విజయ శేఖర్ ఇతర ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

బుధవారం 2 అక్టోబరు, 2024

8 పేజీలు

టెట్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

- జిల్లా అధికారులతో సమీక్ష

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ఈనెల 3వ తేదీ నుంచి 21వ తేదీ వరకు నిర్వహించనున్న టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్) నిర్వహణకు ఏర్పాట్లు అన్ని పూర్తి చేసినట్లు ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ గురుస్వామి రెడ్డి చెప్పారు.టెట్ నిర్వహణపై జిల్లా స్థాయి అధికారులతో తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తిరుపతి జిల్లా పుత్తూరు డివిజన్ లో శ్రీ వెంకటేశ్వర పెరుమాళ్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, తిరుపతి డివిజన్ లో చదలవాడ రమణమ్మ ఇంజనీరింగ్ కాలేజ్, శ్రీ రామ ఇంజ నీరింగ్ కాలేజ్, అన్నమయ్య ఇంజనీరింగ్ కాలేజ్, కేఎంకే ఇంజనీరింగ్ కాలేజ్, అయాన్ డిజిటల్ సెంటర్ లను పరీక్ష కేంద్రాలుగా నిర్వహించినట్లు చెప్పారు.గూడూరు డివిజన్ నందు ఎన్‌బికె ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్, ఎన్‌బికె ఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కాలేజ్ విద్యానగర్, నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్ గూడూరు లను పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

2

శ్రీవారి బ్రహ్మోత్సవాలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

సామాన్య భక్తులకు ఇబ్బంది కలగకుండా భద్రత ఏర్పాట్లు

4న శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్న సీఎం : రాష్ట్ర డిజిపి ద్వారక తిరుమల రావు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు-2024 నేపథ్యంలో రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు మంగళవారం నాడు తిరుమలలో పర్యటించి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై పోలీసు, టీటీడీ విజిలెన్స్ అధికారులతో గోకులం మందిరం నందు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిపి మీడియా మిత్రులతో మాట్లాడుతూ సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ, సులభంగా శ్రీవారి వాహన సేవలో పాల్గొనే ఏర్పాట్లు చేసామన్నారు.ఇన్నర్ రింగ్ రోడ్డు నుండి గ్యాలరీలలోకి భక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేసి క్యూలైన్ల ద్వారా అనుమతిస్తామన్నారు.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా స్థానిక బాలాజీ నగర్ వాసులు, అతిథి గృహాలు, మఠాలు, షాపులు యజమానులతో సమన్వయ సమావేశం నిర్వహించి, సహకరించాలని కోరామన్నారు. పాపిలాన్ డివైసెస్ ద్వారా

2లో

శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా

కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో అక్టోబరు 4 నుండి 12వ తేదీ వరకు జరగనున్న సాలకట్ల బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఆగమోక్తంగా జరిగింది. ఈ సందర్భంగా టీటీడీ ఈవో జె.శ్యామలరావు మాట్లాడుతూ శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీలోని అన్ని విభాగాలు సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సాధారణంగా సంవత్సరంలో నాలుగుసార్లు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు మంగళవారం ఈ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తామన్నారు. కాగా మంగళవారం ఉదయం 6 నుండి 10 గంటల వరకు ఈ ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహించారు. ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రం చేశారు. ఈ సమయంలో స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచారు. శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి

2

అల్లర్లలో నష్టపోయిన వారికి నష్టపరిహారం అందజేత

ధాతృత్వానికి మారు పేరు దశరథరెడ్డి: కలెక్టర్, ఎమ్మెల్యే.

విశాలాంధ్ర - వి.కోట: మండల కేంద్రంలో గత నెల రెండో తేదీన జరిగిన మత ఘర్షణ కారణంగా ఘర్షణకు ఏమాత్రం సంబంధం లేకుండానే గొడవ నేపథ్యంలో ఫుట్ పాత్ పై దుకాణాలు నిర్వహిస్తున్న అనేక మందికి చెందిన దుకాణాలు ఆందోళన కారుల చేతిలో ధ్వంసమైన విషయం తెలిసిందే. ఈ విషయమై అప్పట్లో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్, స్థానిక ఎమ్మెల్యే ఎన్. అమర్నాథ్ రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ జి. శ్రీనివాసులు తదితరులు మండల కేంద్రంలో అల్లర్ల సందర్భంగా నష్ట పోయిన వారిని పరామర్శించి ఆదుకునేందుకు హామీ ఇచ్చారు. ఈ అల్లర్ల విషయంలో ఏ సంబంధం లేకుండానే తమ జీవనోపాధి అయిన చిరు వ్యాపారులు దారుణంగా నష్టపోవడం పై చలించిన స్థానిక అమ్మా యాక్స్ సంస్థ సి.ఇ.ఓ.డాక్టర్ దశరథరెడ్డి ముందుకొచ్చి సుమారు రూ, 5,32,200 లను బాధితులకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. మంగళవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెగా చెక్కును అందజేసిన ఆయన ఇది వరకే గుర్తించిన బాధితుల నుండి సేకరించిన వివరాల ప్రకారం పరిహారం పూర్తి స్థాయిలో కాకపోయినా వారిని ఆదుకోవాలనే ఉద్దేశంతో నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో బాధితులు సంతృప్తి చెందే విధంగా డబ్బులు జమచేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా చూస్తున్న ఈ మండలంలో ఇలాంటి సంఘటన చోటుచేసుకోవడం శోచనీయమన్నారు. ప్రశాంతతకు మారుపేరైన వి. కోటలో ఇలాంటి దురదృష్టకర ఘటనలు పునరావృతం కావని, కాకూడదని ఆశాభావం వ్యక్తం చేశారు. బాధితులకు అందిస్తున్న ఈ పరిహారం లో ఎవరికైనా అసంతృప్తి ఉండి నిజంగా పూర్తి స్థాయిలో పరిహారం అందలేదనిపిస్తే తహశీల్దార్ కార్యాలయం తెలియజేసుకుంటే పునరాలోచించి వాస్తవానికి దగ్గరగా సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా అమ్మా యాక్స్ సిఇఓ దశరథరెడ్డి ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ఆయన ధాతృత్వాన్ని కొనియాడారు. మండలంలో జరిగిన ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని శిక్ష తప్పదని అన్నారు. ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ మూడు రాష్ట్రాల సరిహద్దులో ఉన్న ఈ ప్రాంతంలో ఎప్పుడూ ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోలేదని ఇదోక దుర్ఘటనగా పేర్కొన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రశాంతతకు మారుపేరైన మండలంలో జరిగిన అల్లర్ల సంఘటన అనంతరం వినాయక చవితి పండుగలను జరుపుకున్నామని అదే విధంగా అందరం అన్నదమ్ముల్లా కలిసి మెలసి ఉండాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర నాయుడు, క్లస్టర్ ఇన్చార్జి రాంబాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు ధీరజ్, బిజెపి నాయకులు కొంగాటం విజయ్, ఉప సర్పంచ్ అక్మల్, తహసీల్దార్ పార్వతి, ఎంపీడీఓ మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర 2047ఏ విజన్ ప్రణాళికలు సిద్ధం:జెసి

విశాలాంధ్ర - తిరుపతి : జిల్లా సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం భన్సల్ స్వర్ణాంధ్రఏ 2047 అమలు పై ప్రజా ప్రతినిధులు, విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు, రైతు సంఘాలు, వాణిజ్య సంస్థలు మరియు ప్రముఖులు, జిల్లా అధికారులతో ఒక రోజు వర్క్ షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో స్వర్ణాంధ్ర ఏ2047 విజన్ లో భాగంగా మండల, జిల్లా స్థాయి లో అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలి అని తెలిపారు. అన్ని శాఖల ఇన్పుట్స్ అనుగుణంగా జిల్లా అధికారులు ఐదు సంవత్సరాల యాక్షన్ ప్లాన్ ను తయారు చేసేలా దృష్టి పెట్టాలని తెలిపారు. ఇందుకు జిల్లాలోని ప్రతి శాఖ స్వర్ణాంధ్ర లక్ష్యంగా విజన్ రూపకల్పనకు కృషి చేయాలని తెలిపారు. సి పి ఓ మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర ఏ2047 లక్ష్యాన్ని కనుగొనంగా వ్యవసాయం మరియు ఇతర రంగాలలో అభివృద్ధి దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. త్వరమైన వృద్ధితో కూడిన ఆర్థిక వ్యవస్థ సుస్థిర ప్రభుత్వం డిజిటల్ సుపరిపాలన వాతావరణ ప్రాధాన్యతగా అభివృద్ధి విధానం, సాంకేతిక, వైద్యం నైపుణ్యం పెంపుదల తదితర అంశాలు ప్రాధాన్యతగా దార్శనిక పత్రం రూపొందించుకోవాలని తెలిపారు. స్వర్ణాంధ్ర ఏ2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు ప్రజా ప్రతినిధులు, విద్యావేత్తలు పారిశ్రామికవేత్తలు, రైతు సంఘాలు, వాణిజ్య సంస్థలు మరియు ప్రముఖులు పాల్గొని వారి సలహాలు సూచనల వర్క్ షాప్ నందు తెలియజేయడం జరిగింది. ప్రతి ఒక్కరు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి తమ అభిప్రాయాలను తెలియపరచవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు వారి శాఖకు సంబంధించిన స్వర్ణాంధ్ర విజన్ లో భాగంగా జిల్లా అభివృద్ధి కి వారు రూపొందిస్తున్న ప్రణాళికలను తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ రెడ్డి, సి పి ఓ.. జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

టెట్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి) ఈనెల 3 తేదీ నుంచి 21 వరకు రెండు పూటలా పరీక్ష ఉంటుందన్నారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12 వరకు,మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటల వరకు పరీక్షల సమయంగా నిర్ణయించినట్లు చెప్పారు. పరీక్ష సమయానికి 1.30 గంటల ముందు నుంచి కేంద్రంలోకి అభ్యర్థులను అనుమతిస్తారని తెలిపారు. నిర్ణీత సమయం దాటితే ఎలాంటి పరిస్థితులలోనూ అభ్యర్థులను కేంద్రంలోకి అనుమతించరని వివరించారు. ఇప్పటివరకు హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకోని వారు http://cse.ap.gov.in వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చు అని తెలియజేశారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఆధార్ ఓటరు కార్డు డ్రైవింగ్ లైసెన్స్ లలో ఏదైనా ఒకటి తీసుకొని వెళ్లాలని చెప్పారు. అభ్యర్థులకు ఏదైనా సందేహాలు ఉంటే నివృత్తి కోసం డిఈ ఓ కార్యాలయం లోని హెల్ప్ డెస్క్ నందు సంప్రదించాలన్నారు. దివ్యాంగులకు డిఇఓ కార్యాలయం నందు స్క్రైబ్స్ సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రంలోనికి ఎలాంటి మొబైల్ ఫోన్లు గాని, ఎలక్ట్రానిక్ పరికరాలు గాని అనుమతించబడవని చెప్పారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడానికి డిపార్ట్మెంట్ అధికారులుగా 9 మందిని,3 ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్లను నియమించినట్లు వివరించారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద అత్యవసర వైద్య కేంద్రాలను, తాగునీటి సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఉపాధ్యాయుల అర్హత పరీక్షను నిర్వహించనున్నామన్నారు. అభ్యర్థులు ఈ విషయాలన్నీ దృష్టిలో ఉంచుకొని నిర్ణీత సమయం కన్నా ముందుగానే పరీక్ష కేంద్రంకు చేరుకోవాలని అన్నారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి) తనిఖీ చేసి, పాత నేరస్తులు అనుమానితులను గుర్తించి, నేర నియంత్రణ చేస్తామన్నారు. గరుడ సేవ రోజున ద్విచక్ర వాహనాల పార్కింగ్ కోసం అలిపిరి లింకు బస్సు స్టాండ్, పాత చెక్ పాయింట్, వినాయక నగర్ గ్రౌండ్ (ఇస్కాన్ గ్రౌండ్), నెహ్రూ మున్సిపల్ గ్రౌండ్ ప్రాంతాలు ఏర్పాటు చేసామన్నారు. గరుడ సేవ రోజున టూరిస్ట్ బస్సులు, టెంపో ట్రావెల్ వాహనాలు జూ పార్క్ రోడ్ నందు గల దేవలోక్ పార్కింగ్ ప్రాంతాన్ని ఫోర్ వీలర్ లకు భారతీయ విద్యా భవన్ స్కూల్ గ్రౌండ్ లలో క్యూఆర్ కోడ్ సహాయంతో పార్కింగ్ చేయాలన్నారు సోషల్ మీడియా పై సైబర్ క్రైమ్ నిపుణులతో నిఘా పెట్టాము ఏదైనా పుకార్లు, వదంతులు, అసత్య ప్రచారాలు చేసేవారిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి, వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సురక్షిత ప్రయాణానికి భక్తులు ప్రజా రవాణాను ఆదరించి, తిరుమలలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. భక్తుల రద్దీ మేరకు అదనపు బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో అనంతపురం రేంజ్ డీఐజీ షేముషి బాజ్ పాయ్ జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు టిటిడి సివిఎస్ఓ శ్రీధర్ అదనపు ఎస్పీలు వెంకటరావు పరిపాలన, రామకృష్ణ తిరుమల, శ్రీనివాసరావు ఏఆర్, డీఎస్పీలు, సిఐలు, టిటిడి విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.

కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

(మొదటి పేజీ తరువాయి) పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేకపూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం దృష్ట్యా మంగళవారం అష్టదళ పాద పద్మారాధన, విఐపి బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఈవో గౌతమి, సివిఎస్వో శ్రీధర్, ఆలయ డెప్యూటీ ఈఓ లోకనాథం, పేష్కర్ శ్రీరామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సృజనాత్మకత వెలికితీతే 'చెకుముకి'

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విద్యార్థుల్లో దాగి ఉన్న శాస్త్రీయ, విజ్ఞాన సృజనాత్మకతను వెలికితీయడమే లక్ష్యంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ను నిర్వహిస్తున్నట్లు ఆ వేదిక జిల్లా నాయకులు ఎస్ఎం షరీఫ్ అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని అంబేద్కర్ భవన్ లో మంగళవారం శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల్లోని ఆరు మండలాల విద్యార్థులకు మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టును నిర్వహించారు. ఈ పరీక్షలకు 120 మంది విద్యార్థులు హాజరు కాగా 18 మంది జిల్లా పోటీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో జేవీవీ కార్యదర్శి బి. చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

బోయకొండ గంగమ్మకు హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-చౌడేపల్లి : బోయకొండ గంగమ్మకు హుండీ ద్వారా రూ. 51,57,968 లు ఆదాయంగా సమకూరినట్లు ఉప కమీషనర్ ఈఓ ఏకాంబరం తెలిపారు మంగళవారం ఆలయంలో 57 రోజులుగా నిర్వహించిన హుండీ లెక్కింపు ద్వారా నగదు తో పాటు లెక్కింపు బంగారు 61 గ్రాములు, వెండి 450 గ్రాములు, ఉజ్జబేకిస్థాన్ 1000 సైజ్ -3 నోట్స్ , ఉజ్జబేకిస్థాన్ 500 సైజ్ -2 నోట్స్ , సింగపూర్ 10 డాలర్ 1 నోట్లు శ్రీ రణభేరి గంగమ్మ దేవస్థానము ఆదాయం రూ. 35,502.00 ఆదాయంగా సమకూరిందన్నారు.

పొన్నేరు భూములు పరిశీలన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తమిళనాడు రాష్ట్రం పొన్నేరు వద్ద గల శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ భూములను మంగళవారం ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ ఆజాద్ పరిశీలించారు. ఆయన రికార్డులు పరిశీలించారు. ఆలయ అన్యాక్రాంతం కాకుండా సరిహద్దులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఈ మురళీధర్ రెడ్డి, ఏఈవోలు, పొన్నేరు తాలూకా వల్లూరు గ్రామపంచాయతీ ప్రెసిడెంట్, వీఆర్వోలు, వీఏవోలు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీల్లో కెడిసి విద్యార్థినుల ప్రభంజనం

విశాలాంధ్ర - కుప్పం: జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీల్లో విద్యార్థినులు బి.కామ్ నందు మౌనిక హై జంప్ లో మొదటి స్థానం సాధించారని, దర్శిని షాట్ పుట్ నందు రెండో స్థానం గెలుపొందారని, ఈ నెల 4 వ తేదీ నుంచి 6 వ తేదీ వరకు రాజమండ్రి లో జరగబోయే రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్ పోటీల్లో పాల్గొనున్నట్లు కళాశాల వైస్ చైర్మన్ సాగర్ రాజ్ తెలిపారు. ఈ పోటీల్లో రాణించిన విద్యార్థినులను ప్రిన్సిపాల్ సుధారాణి, ఫిసికల్ డైరెక్టర్ సుధాకర్, కళాశాల సిబ్బంది విద్యార్థులు అభినదించి శుభాకాంక్షలు తెలిపారు.

సీనియర్ సిటిజన్ల సమస్యల కోసం

కోర్టులో ధరఖాస్తు చేసుకోవచ్చు

జూనియర్ సివిల్ కోర్టు జడ్జి లిఖిత

విశాలాంధ్ర - పలమనేరు : పట్టణ సమీపంలోని జూనియర్ సివిల్ కోర్టు నందు ఆ కోర్ట్ జడ్జ్ లిఖిత ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్ల కు న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా వారి సమస్యల పట్ల అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా జడ్జి లిఖిత మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పలమనేరు సీనియర్ సివిల్ కోర్ట్ జడ్జ్ శ్రీనివాసరావు ఆదేశాలతో జూనియర్ సివిల్ కోర్టు నందు సీనియర్ సిటిజన్ లకు అవగాహన సదస్సును న్యాయ విజ్ఞాన సధస్సులో భాగంగా నిర్వహిం చామన్నారు. ఇంటి పెద్దలైన తల్లి తండ్రులను వారి కుమారులు చూడకుండా ఇంటి నుండి వెలివేసిన, వృద్ధాశ్రమంలో బలవంతంగా చేర్పించిన. అలాంటి వాటిపై కోర్టులో నేరుగా వచ్చి రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే వెంటనే తగు చర్యలను తీసుకోవడం జరుగుతుం దన్నారు. పెన్షన్లు సక్రమంగా అందక పోయినా అలాంటి వాటిపై కూడా ఫిర్యాదు చేసుకోవచ్చన్నారు. దీంతో సంబంధిత రెవెన్యూ శాఖకు గాని లేక మున్సిపాలిటీ అధికారులకు గాని లేక ఎంపీడీవో కార్యాలయ అధికారులకు గాని తెలిపి అలాంటి సమస్యలను పరిష్కరి స్తామన్నారు. తల్లిదండ్రులను పట్టించుకోకుండా ఉంటే అలాంటి కుటుంబ సభ్యులపై కోర్టులో ఫిర్యాదు చేస్తే భార్యాభర్తల భరణం కేసులు ఎలా మెయింటెనెన్స్ కింద నగదు అందించే విధంగా సీనియర్ సిటీ జన్ లకు సహాయ సహకారాలు అందించి న్యాయం చేస్తామన్నారు.

32వ వార్డులో ఇంటింటికి ఎన్టిఆర్ భరోసా పింఛన్లు పంపిణి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం 32 వ వార్డులో ఎన్టిఆర్ భరోసా పింఛన్ల పంపిణి కార్యక్రమం నిర్ణీత సమయానికి పూర్తి చేశారు. ఈ పింఛన్ కార్యక్రమంలో ఇంచార్జ్ పోలూరు శ్రీనివాస రెడ్డి, తిరుపతి పార్లమెంటరీ ఎస్సీసెల్ మీడియా కోఆర్డినేటర్ పాలపర్తి యశ్వంత్, బీసీ నాయకులు మధు రెడ్డి, టిడిపి నాయకులు శ్రీనివాసులు ఆచారి ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

లబ్దిదారులకు ఇంటి వద్దనే ఎన్టిఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర - ఏర్పేడు : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రంలో ఎన్టిఆర్ భరోసా పింఛన్లు టంచన్ గా 1వ తేదినే తెల్లవారక ముందే లబ్దిదారుల ఇంటి వద్దనే సచివాలయ సిబ్బందిచే అందజేయడం హర్షణీయమని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి తెలిపారు. మంగళవారం ఏర్పేడు మండల కేంద్రంలోని ఏర్పేడు, ఆమందూరు పంచాయతీలలో ఎన్టిఆర్ భరోసా పింఛన్లను ఇంటింటికి వెళ్లి నాయకులు అధికారులతో కలిసి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి, క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి వారి గురువారెడ్డితో పాటు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గాలి కృష్ణవేణి, ఆమందూరు సర్పంచ్ మండల యువత అధ్యక్షులు గుణ యాదవ్, పార్లమెంట్ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కే కే రమణ, బిజెపి నాయకులు చెంచు రెడ్డి, పార్టీ నాయకులు వెంకట ముని నాయుడు, నవీన్, పలువురు నాయకులు, పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: TIRUPATI
I. A. NO. 288 / 2024
O.S.NO. /2024

Between:
Pulikonda Balaji, Practicing advocate, Tirupati Bar Association, Tirupati. ...Petitioner

V/s

1) The District Collector, Tirupati District, Tirupati.
2) The Superintendent of Police, Tirupati District. Tirupati.
3) The Commissioner, Tirupati Municipal Corporation, Tirupati.
4) The Manager/Person Incharge, GRT Gold Shop, NTR Circle, Prakasam Road, Tirupati.
5) The A.D.E., High Tension Division, APSPDCL, Old Tiruchanoor Road, Tirupati. ..Respondents

NOTICE

Please take notice that the petitioner filed the above suit on the file of the above court in representative capacity U/O 1 rule 8 C.P.C of the Tirupati Bar Association against the respondents for the relief of removing the encroachments in the court road and Vesalamma temple street for free movement of traffic. The Hon'ble court ordered notice to the public inviting any objections in this regard and the case is posted to 03.10.2024 at 10.30 a.m. in the above court.

Date of Hearing : 03.10.2024 at 10.30 A.M.

K.GURRAPPA NAIDU
Advocate, TIRUPATI
Cell No.: 98497 51822

రేణిగుంట విమానాశ్రయంలో పవన్ కళ్యాణ్‌కు ఘన స్వాగతం

విశాలాంధ్ర - రేణిగుంట: గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో మంగళవారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు అధికారులు స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా అలిపిరి మెట్ల మార్గం చేరుకుని కాలినడకన తిరుమలకు బయలుదేరి వెళ్లారు.

డ్రైవర్ అదుపు తప్పిన కళాశాల బస్సు..విధ్యార్థులు గాయాలపాలు

విశాలాంధ్ర -చిల్లకూరు: మండలపరిదిలోని చింతవరం సమీపంలో మంగళవారం విధ్యానగర్‌కు ప్రయాణిస్తున్న కళాశాల బస్సు డ్రైవర్ అదుపు తప్పిప్రమాదానికి గురైన సంఘటన జరిగింది. గుమ్మళ్ళ దిబ్బ గ్రామం నుండి బయలుదేరి విద్యానగర్ వెళ్ళే క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం లో నాగమణి, వెంకట సుబ్బయ్య లు గాయపడ్డారు. క్షతగాత్రులను గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ చాంద్ బాషా కధనం మేరకు ప్రమాద సమయంలో 35 మంది బస్సు లో ఉన్నట్లు తెలుస్తోంది.

హిందూ దేవాలయాల్లో అన్య మతస్తులను తొలగించండి

విశాలాంధ్ర -సూళ్లూరుపేట : విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం కార్యకర్తలు సూళ్లూరుపేట ఆర్డీఓ ద్వారా ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ కి వినతి పత్రం సమర్పించారు. హిందూ పవిత్ర దేవాలయాల నిర్వహణను ప్రభుత్వ నియంత్రణ నుండి హిందూ సమాజానికి అప్పగించాలని హిందూ దేవాలయాలలో అన్యమత స్తులను తొలగించి నిజమైన దైవ భక్తులను నియమించాలని కోరుచున్నామని విశ్వహిందూ పరిషత్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంకర ప్రతిమ,కమ్మిరెడ్డి, శివప్రసాద్‌రెడ్డి,నారాయణ పద్మజ, మమత శారద, కళావతి, విజయ ,శాంతకుమారి కుమారి, దేహి మొదలైన హిందూ భక్తులు పాల్గొన్నారు.

శివాలయంలో పూజలు

విశాలాంధ్ర- ఓజిలి : మండలంలోని తిరుమల పూడి గ్రామంలో మంగళవారం శివాలయంలో పూజలు నిర్వహించి శ్రీ నాగ లింగేశ్వర స్వామి కి కుంభాభిషేకం, విగ్రహ ప్రతిష్ఠ, అన్నదానం తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు ఆలయ ప్రధాన కార్యకర్త చిలమత్తూరు ఆదిశేషయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విరాళాలు, సొంత ఖర్చులతో నిర్మించిన ఈ గుడికి ప్రతిరోజు ధూప దీప నైవిద్యాలకు తన వంతు కృషి చేస్తున్నానని ఆదిశేషయ్య తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జెండా పండుగను ప్రశాంతంగా జరుపుకోండి

- గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పిలుపు

గూడూరు-విశాలాంధ్ర : గూడూరు పట్టణంలో నిర్వహించనున్న జెండా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ పేర్కొన్నారు.సొసైటీ ప్రాంతంలోని రోటరీ భవనంలో జెండా పండుగ నిర్వ హకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ జెండా ఉత్సవ కమిటీ నిబంధనలను అనుసరించి జరుపు కోవాలన్నారు.ఎటువంటి అల్లర్లకు తావు లేకుండా కమిటీ సభ్యులు చూసు కోవాలని తెలిపారు. ప్రశాంతంగా పండుగను జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు డి.ఎస్పీ రమణ కుమార్, పట్టణ సి.ఐ లు శేఖర్ బాబు, శ్రీనివాస్, ఎస్ ఐ లు తదితరులు పాల్గొన్నారు.

తుమ్మల గుంటలో ... ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత ఫించన్ పంపిణీ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మం డలం,తుమ్మలగుంట గ్రామ పంచాయతీలో మంగళవారం "ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ" కార్యక్రమాన్ని నిర్వ హించారు.చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు తుమ్మలగుంట గ్రామ పంచా యతీలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు,యువత, తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరూ కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్య క్రమంలో పాల్గొని పెన్షన్ దారులకు,వారి ఇంటి వద్ద కు వెళ్లి పెన్షన్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,పంచాయతీ సిబ్బంది, సచివాలయము సిబ్బంది,గ్రామ పోలీస్,బి ఎల్ ఓ లు, తెలుగు దేశం పార్టీ నాయకులు,టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు, రాష్ట్ర వాణిజ్య విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీ బిరుదాల భాస్కర్ రెడ్డి,ఓ.కేశవులుశెట్టి, కె.శ్రీనివాసులు,బి.తులసిరామి రెడ్డి,బి.సిద్దారెడ్డి, జి.సుబ్రమణ్యం,పి.భరత్ కుమార్ రెడ్డి,పి.జయచంద్రా రెడ్డి,పి. మనోహరయ్య,ఎస్. వెంకటేశ్ నాయుడు, టి.ముని,ఎస్.మహేష్ పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందించిన ప్రధానోపాధ్యాయులు

విశాలాంధ్ర-యర్రావారిపాళ్యం: సెప్టెంబర్ 18న మదనపల్లి శ్రీ వేద ఇంగ్లీష్ మీడియం స్కూల్ క్రీడ మైదానంలో అండర్ 17 జిల్లా సెలె క్షన్స్ జరిగాయి. నెరబైల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చదువు తున్న విద్యార్థులు బాలికల విభాగం లో . మాధురి, లలిత. మౌనిక, మరియు బాలుర విభాగంలో . వంశీ కళ్యాణ్,రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యా రు. ఎంపిక అయినా విద్యార్థులు గుంటూరు జిల్లా వినుకొండకళాశాల క్రీడ మైదానంలో 28/09/2024 నుండి 30/09/2024 వరకు పోటీలు జరిగాయి.పోటీలలో బాలికల చిత్తూరు జిల్లా జట్టు 3 వ స్థానం గెలుపొందింది. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మాధురి జమ్మూ కాశ్మీర్‌లో జరుగు జాతీయ స్థాయికి ఎంపికైయారు. క్రీడాకారులను ప్రధానో పాధ్యా యులు ముక్కు చంద్ర శేఖరయ్య వ్యాయామ ఉపాధ్యాయులు గాజుల ప్రసాద్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

నాయుడుపేటలో మండలస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట పట్టణంలోని ఎల్ ఏ సాగరం జిల్లా పరిషత్ హైస్కూల్ లో మంగళవారం మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఎం.ఈ.ఓ. మునిరత్నం ప్రధానోపాధ్యా యిని కె.అన్నామణి జనవిజ్ఞానవేదిక జిల్లానాయకులు,ఉపాధ్యాయులు సిహెచ్. కుమార్ పాల్గొన్నారు.ఈపరీక్షలో అర్బన్ నుంచి నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్, జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పుదూరు నుంచి రెండు టీంలు జిల్లాస్థాయికి ఎంపికయ్యాయి. పెళ్లకూరు మండలం లో ప్రభుత్వ హైస్కూల్ లో జరిగిన చెకుముకి మండల స్థాయి పరీక్షల్లో జెడ్పి హైస్కూల్ నెలబల్లి,జెడ్పీ హైస్కూల్ తాల్వాయిపాడు జిల్లా స్థాయికి ఎంపిక య్యాయి.చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్ మరిబహుమతులు అందజేశారు.

టీడీపీకూటమి ప్రభుత్వంతో ప్రజలకు భరోసా

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్ : పుత్తూరు మున్సిపాలిటీ 22వ వార్డు ఎస్సీబిఐ కాలనీ నందు వృద్ధులకు, వితంతువులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేస్తున్న వార్డు కౌన్సిలర్, పుత్తూరు పట్టణ టీడీపీ అధ్యక్షుడు జి.జీవరత్నం నాయుడు..తెలుగుదేశం కూటమి ప్రభుత్వంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలకు పూర్తి భరోసా లభించిందని పుత్తూరు పట్టణ టీడీపీ అధ్యక్షుడు, 22వ వార్డు కౌన్సిలర్ జి.జీవరత్నం నాయుడు పేర్కొన్నారు. 22వ వార్డు పరిధిలోని ఎస్సీబిఐ కాలనీలో లబ్ధిదారులైన వృద్ధులు, వితంతువులకు పెన్షన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు పట్టణ ప్రధానకార్యదర్శి ఎన్.ఎన్.ధనపాల్, టీఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఆర్.మాధవ నాయుడు, వార్డు అధ్యక్షుడు కన్నన్, టీడీపీ నాయకులు కుప్పయ్య, ప్రభాకర్ రెడ్డి, ఉదయ్, సచివాలయ సెక్రటరీలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి అటల్ టింకర్‌ప్రెన్యూర్ లో ప్రతిభ చాటిన బాలికల పాఠశాల

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్ : నారాయణ వనం జాతీయ స్థాయి అటల్ టింకర్‌ప్రెన్యూర్ బూట్ క్యాంప్ ను 45 రోజులు నిర్వహించి 9 మోడల్స్ లో పలు అసైన్మెంట్ ఆన్లైన్ సబ్మిట్ చేసి అటల్ ఇన్నో వేషన్ మిషన్ లో నారాయణవనం బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు 9వ తరగతి విద్యార్థిని అను 12 వ ర్యాంక్ సాధించింది అని...అంతే కాకుండా ఎస్సీ పవిత్ర ఆవిష్కర్ అవార్డు లో ఇవోటీ ప్రాజెక్టు సమర్పించి మెరిట్ సర్టిఫికెట్ అందుకుంది. .వీరిద్దరికీ అటల్ ఇంచార్జ్ కె.వి శ్యామలత గైడ్ టీచర్ గా వుండడం ముదావహం. ఘనత సాధించిన వీరిని ప్రధాన ఉపాధ్యాయులు ఎం శశికళ,ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

పాఠశాలలో స్వచ్ఛతా హీ సేవ

విశాలాంధ్ర-చిల్లకూరు: మం డలపరిదిలోని గుమ్మళ్ళదిబ్బ పాత ఊరు పాఠశాల లో మంగళవారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో అదానీ ఫౌండేషన్ సిఎస్ ఆర్ భాధ్య లు రాజేష్ రంజన్, రమేష్ లు పాల్గొన్నారు. పాఠశాల ను పరిశుభ్రంగా ఉంచుకోవడం పై విధ్యార్ధినీ విధ్యార్ధులకు అవగాహన కల్పించారు. పర్యావరణం గురించి, మానవ సమాజం పర్యావరణాన్ని కాపాడ కపోతే రాబోయే వాతావరణ మార్పులు, కాలుష్యం వలన ఇబ్బందులను వివరించారు. మొక్కలు నాటి వాటిని సంరక్షణ కు తీసుకోవలసిన చర్యలు తెలిపారు. విధ్యార్థులకు భోజనం చేసేందుకు కంచాలు , మంచినీటి వినియో గానికి గ్లాసులు అదానీ యాజమాన్యం పంపిణీ చేసారు. ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ ప్రసాద్, తెలుగుదేశం సీనియర్ నాయకులు మేకల వెంకయ్య, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని ఎస్వీయే ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీలత పిలుపునిచ్చారు. ఎస్వీయే ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో మంగళవారం 'స్వచ్ఛతా హి సేవ' కార్యక్రమం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు 'జీరో వేస్ట్' కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం ప్రాధాన్యత గురించి ప్రిన్సిపాల్ శ్రీలత వివరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్‌టి.సుధీర్, డాక్టర్‌సునీత, జేకేసీఎఫ్టీఎం గిరిజ పాల్గొన్నారు.

విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్

విశాలాంధ్ర- తిరుపతి: జన విజ్ఞాన వేదిక గత 34 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నటువంటి చెకుముకి టాలెంట్ టెస్ట్ మండల స్థాయిలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్లస్ నందు నిర్వహించడమైనది. ప్రభుత్వ పాఠశాలల నుండి పది పాఠశాలలు, ప్రైవేటు పాఠశాల నుండి రెండు పాఠశాలలు మండల స్థాయి పోటీల నందు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమము బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాయత్రీ దేవి అధ్యక్షతన నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక పాఠశాల స్థాయిలో విద్యార్థులకు మూఢనమ్మకాలను రూపుమాపుతూ గ్రామీణ ప్రాంతాలలో నెలకొన్న చేతబడి,బాణామతి, లాంటి అనేక మూఢనమ్మకాలను రూపుమాపుతూ విద్యార్థులకు సైన్స్ పట్ల మక్కువ కల్పిస్తూ, పిల్లలను చిన్నతనం నుండే శాస్త్రవేత్తలుగా ఎదగడానికి తోడ్పాటు అందిస్తూ కృషి చేస్తున్నదని తెలియజేశారు. మండల స్థాయిలో నిర్వహించిన పోటీ పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలల నుండి పాల్గొన్న పది పాఠశాలలో మొదటి స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కత్తిరిపల్లి విద్యార్థులు, ద్వితీయ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేవెం పురం, తృతీయ స్థానంలో ఆర్ కే ఎస్ ఆర్ గవర్నమెంట్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బహుమతులు పొందడం జరిగినది. అలాగే ప్రైవేటు పాఠశాలల నుంచి పాల్గొన్నటు వంటి లక్ష్మీ నరసింహ ఉన్నత పాఠశాల విద్యార్థులు, శ్రీ స్వామి వివేకానంద పాఠశాల కత్తిరిపల్లి వారు విజేతలుగా నిలిచిరి... విజేతలుగా నిలిచిన వారందరికీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్లస్ ప్రధానోపాధ్యాయులు శ్రీమతి గాయత్రీ దేవి గారు ప్రశంసా పత్రములు బహుమతులను ప్రధానం చేసిరి ఈ కార్యక్రమంలో వెంకటేష్ శేఖర్ రమణ సుబ్రహ్మణ్యం విజయలక్ష్మి భారతి వరలక్ష్మి రెడ్డమ్మ బంగారమ్మ లీనాకుమారి తదితర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటి వద్దనే ఎన్‌టీఆర్ భరోసా పించన్ల పంపిణి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సెప్టెంబర్ నెల ఎన్‌టీఆర్ భరోసా పించన్‌లను మున్సిపల్ సిబ్బందిచే లబ్ధిదారులకు వారి ఇంటి వద్దనే 1వ తేదీ తెల్లవారుజామునే పంపిణి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనల మేరకు టిడిపి పట్టణ అధ్యక్షులు జి.విజయకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 5:30 గంటలకు ఎన్టీఆర్ భరోసా ఇంటివద్దకే పెన్షన్ కార్యక్రమం లో భాగంగా 19వార్డు లో పెన్షన్‌లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గాదిపాకుల గోపీనాథ్, జిహెచ్ కృష్ణ, నాయకులు కార్యకర్తలు, మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దసరా సెలవుల్లో ఉచిత శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-కార్వేటినగరం : స్టెప్ ఆధ్వర్యంలో అక్టోబర్ 4 నుండి 6 తేదీల్లో మూడు రోజులపాటు ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులకు ఉచిత శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని, స్టెప్ చిత్తూరు జిల్లా సమన్వయకర్త జోగి గురుమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు వ్యక్తిత్వ వికాస మార్గదర్శకులుగా కావడానికి ఈ శిక్షణా తరగతులు దోహదపడుతాయని తెలిపారు. విద్యార్థులలో ఉన్న మానసిక ప్రవర్తన లోపాలను సరిచేసి వారిలో ఆత్మవిశ్వాసం నింపి తద్వారా వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి ప్రతి ఉపాధ్యాయుడు వ్యక్తిత్వ వికాస మార్గదర్శకులు కావాలన్నారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం నెక్కల్లు గ్రామంలో ఉన్న రమణా రావు, సావిత్రమ్మ ధ్యాన ఆశ్రమంలో ఉపాధ్యాయులు కుటుంబ సమేతంగా ఈ శిక్షణా తరగతులకు హాజరు కావచ్చని పేర్కొన్నారు. ఈ శిక్షణా తరగతులలో పాల్గొనే ఉపాధ్యాయులకు ఉచిత శిక్షణ, వసతి, భోజన, మెటీరియల్తో పాటు పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇవ్వబడుతుందన్నారు. ఈ శిక్షణ తరగతులలో పాల్గొనదలచిన ఉపాధ్యాయులు స్టెప్ వ్యవస్థాపకులు డాక్టర్ ప్రత్యూష, సుబ్బారావు సెల్ నెంబర్ 9030644 440, ధర్మారెడ్డి సెల్ నెంబర్ 8143234555 లను సంప్రదించాలని కోరారు.

వయోవృద్ధులకు రాస్ సేవలు అభినందనీయం

ప్రపంచ వృద్ధుల దినోత్సవ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : రాష్ట్రీయ సేవా సమితి (రాస్) తిరుపతిలో వయోవృద్ధుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ వయోవృద్ధులకు రాస్ చేస్తున్న సేవలు బహు ఆదర్శమని కొనియాడుతూ వృద్ధాప్యంలో వచ్చే ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉండాలని, కోపం-ఆవేశం తగ్గించుకోవాలని, యోగ-నడక ద్వారా మానసిక ప్రశాంతతను అలవర్చుకోవాలని, కుటుంబంలో పెద్దదిక్కుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. యునియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా డీజీఎం జి. రాంప్రసాద్ మాట్లాడుతూ వృద్ధుల సంఘాలకు తక్కువ వడ్డీతో రుణాలు అందిస్తున్నామని, రాస్ సంఘాలు చక్కటి ఆర్థిక క్రమశిక్షణను కలిగి ఉన్నారని ప్రశంసించారు. డబ్బే సర్వస్వం అయిన నేటి రోజుల్లో అమ్మానాన్న కష్టసుఖాలను పంచుకునే తీరిక లేకుండా పోతుందని,రక్తం పంచుకు పుట్టిన వారే పరాయి వారిలా వృద్ధాశ్రమాలకు పంపుతున్నారని ఆ పరిస్థితి లేకుండా మన ప్రవర్తన ఉండాలని వృద్ధులకు పిలుపునిచ్చారు. 300మంది వృద్ధులకు 50 వేల రూపాయలు విలువచేసే స్టీల్ ప్లేట్స్‌ను బ్యాంకు తరపున అందించడం జరిగింది.రాస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. వెంకటరత్నం మాట్లాడుతూ రాస్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో 40 సంవత్సరాలకు పైగా వృద్ధులకు వివిధ రకాల సేవలందిస్తున్నామని, హెల్ప్ ఏజ్ ఇండియా వారి సహకారంతో వృద్ధుల సంఘాలు ఏర్పాటు చేసి ఆర్థిక సహకారం అందించి చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే విధంగా సహకారం అందిస్తున్నామని తెలిపారు. జీవితంలోని బాధ్యతలన్నీ పూర్తయ్యి తమ గురించి ఆలోచించే తీరిక దొరికేది వృద్ధాప్యంలో మాత్రమేనని, పిల్లల ఉన్నతి కోసం కష్టపడి ఆటుపోటులను తట్టుకుని జీవిత చరమాంకానికి చేరిన వారికి ఆసరాగా నిలిచేవారే కరువవుతుండడం ఆవేదనకు గురి చేస్తుందని తెలియజేశారు. కొంతమంది పేద వృద్ధులను గుర్తించి చేతి కర్రలు, దుప్పట్లు, మూడు సైకి ళ్ళు, వీల్ చైర్స్ , వినికిడి పరికరాలు , బియ్యం అందించడం జరిగింది. వృద్ధులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యాంతం అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో రాస్ సంయుక్త కార్యదర్శి ఎం.మమత, యూనియన్ బ్యాంక్ మేనేజర్ మోగిలీశ్వర్, రాస్ సిబ్బంది వి. నాగరాజు, యువరాజు, బాలాజీ ,షఫ్రిక్, కరుణాకర్, మంజునాథ్, నాగరత్నమ్మ, రాజేశ్వరి, 300 మంది వృద్ధులు పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాల గోడపత్రికలు ఆవిష్కరణ

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 3నుంచి 12వ తేదీ వరకు నిర్వహించనున్న శరన్నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన గోడపత్రి కలను మంగళవారం ఆవిష్కరించారు. ముక్కంటి ఆలయంలోని గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఈ గోడపత్రికల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ ఉత్సవాల్లో భాగంగా 10న దుర్గాష్టమి, 11న మహర్నవమి, 12న విజయ దశమి వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవోలు లోకేష్ రెడ్డి, హేమ మాలిని, సూపరింటెండెంటు రవి, ప్రధాన అర్చకులు కరుణాకర్ గురుకుల్, సీఎస్వో నాగభూషణం యాదవ్, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజాన్ని స్థాపిద్దాం

విశాలాంధ్ర-ఏర్రావారి పాళ్యం: విద్యార్థి దశ నుండే హెచ్ఐవి పైన, సుఖ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, హెచ్ఐవి ఎలా వస్తుంది, సురక్షితం కానీ లైంగిక సంబంధాల వల్ల వచ్చే వ్యాధుల గురించి, హెచ్ఐవి వచ్చినవారికి ఎలాంటి లక్షణాలు ఉంటాయి. ముఖ్యంగా విద్యార్థులు టాటూలు వేయించుకోకూడదు. ఈ వయసులో వచ్చే ఆకర్షణలకు గురికాకుండా ఉండాలని కోర్ సంస్థ ప్రతినిధి తులసి విద్యార్థులకు వివరించారు. మండలంలోని ఆదర్శ పాఠశాల లో ఉన్న విద్యార్థులతో ప్రిన్సిపల్ బి.టి శ్రీదేవి ఆధ్వర్యంలో కోర్ సంస్థ ఎన్జీవో వాళ్లు "మీకు తెలుసా"హెచ్ఐవి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కోర్ సంస్థ ప్రతినిధి విజయలక్ష్మి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రాజెక్టు మేనేజర్ సుమలత మాట్లాడుతూ హెచ్ఐవి టెస్టింగ్, నివారణ, గోప్యత, ఏ ఆర్ టి మెడిసన్ గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ప్రిన్సిపల్ బి.టి శ్రీదేవి,ప్రాజెక్టు మేనేజర్ సుమలత, ఉపాధ్యాయ బృందం,కోర్ సంస్థ ప్రతినిధులు తులసి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

బసవయ్యపాలెంలో పౌరహక్కుల దినోత్సవం

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండల పరిధిలో గల బసవయ్యపాళెం గిరిజన కాలనీలో మంగళవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సమావేశంలో పౌరహక్కులు, చట్టాలు గురించి ఆర్ఐ నాగరాజు వివరించారు. ఈ కార్యక్రమంలో చందమామల కోటయ్య, పులి శ్రీకాంత్, జనమాల గురవయ్య, న్యాయవాది కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం యాత్రను విజయవంతం చేయండి

విశాలాంధ్ర- పుంగనూరు: పట్టణంలోని స్థానిక జనసేన పార్టీ కార్యాలయం నందు జన సైనికులతో కలిసి మంగళవారం రోజున జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల రమణ రూరల్ పార్టీ అధ్యక్షులు విరుపాక్షి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పగడాల రమణ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు రేణిగుంట విమానాశ్రయం కు చేరుకొని ఐదు గంటలకు అలిపిరి చేరుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించి కాలినడకదారిన రాత్రి 9 గంటలకు తిరుమల చేరుకోవడం జరుగుతుందన్నారు అనంతరం విశ్రాంతి తీసుకుని బుధవారం ఉదయం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని తర్వాత తిరుమలలో జరుగుతున్న పరిస్థితులు పైన టిటిడి అధికారులతో సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. గురువారం రోజున సాయంత్రం నాలుగు గంటలకు తిరుపతిలోని జ్యోతిరావు పూలే సర్కిల్లో పార్టీ శాసనసభ్యులు ఆరని శ్రీనివాసులు ఏర్పాటు చేయు వారాహి సభలో పాల్గొని రాష్ట్రంలో ఉన్న పరిస్థితుల పట్ల తిరుమలలో జరుగుతున్న అంశాలపై మాట్లాడడం జరుగు తుందని ఆయన తెలిపారు. ఉమ్మడి పార్టీ నాయకులు కార్యకర్తలు తిరుపతికి తరలివచ్చి వారాహి సభను విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్ర మంలో పట్టణ అధ్యక్షుడు నరేష్ రాయల్ జిల్లా ప్రోగ్రామ్ సెక్రెటరీ చైతన్య రాయల్ మండల ప్రధాన కార్యదర్శి హరినాయక్ కార్యదర్శి బాలాజీ నాయక్ రెడ్డి సోము బొద్దు శ్రీనివాసులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర- సత్యవేడు:సత్యవేడు ముదిరాజ్ సేవా సంఘం ఆధ్వర్యంలో పలు పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.మంగళవారం ముదిరాజ్ సేవా సంఘం మండలాధ్యక్షుడు మురళి(కోళ్ల చిన్న) అక్టోబర్ 2వ తేదీన జన్మదినాన్ని పురస్కరించుకొని ఒకరోజు ముందుగా పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ నేపథ్యంలో మండల పరిధిలోని నరసరాజ అగ్రహారం పాఠశాలలో హెచ్ఎం కనకరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్ర మంలో 33 మంది విద్యార్థులకు ముదిరాజ్ సేవా సంఘం అధ్య క్షులు మురళి సంఘం నాయకులతో కలిసి నోటు పుస్తకాలను పెన్నులను అందించారు.

పింఛన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- వెంకటగిరి : వెంకటగిరి మున్సిపాలిటీ 15వ వార్డు నందు ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసాలి పెంక్షన్లు పంపిణి చేసి అనంతరం మీడియాతో మాట్లాడిన వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలుగుదేశం పార్టీ అధినేత, మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగా 1వ తేదీనే అర్హులైన వారందరికి ఇంటికి వెళ్లి పెంక్షన్లు అందించాలి అని చెప్పటంతో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులతో కలిసి పెంక్షన్లు పంపిణి చేస్తున్నారు. ప్రతి నెల 1వ తేదీన వందశాతం పంపిణి చెయ్యమని చెప్పటంతో అధికారులు తుచా తప్పకుండ ముఖ్యమంత్రి ఆదేశాలను పాటిచటం చాల సంతోషంగా ఉదన్నారు. 1వ తేదీనే 4000 రూ రావటం తో మందులుకి, కనీస అవసరాలకు ఎటువంటి ఇబ్బంది లేదు అని చెప్పుకొస్తున్నారు అని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం, జనసేన పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

కూటమి మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు

ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేయాలి:పులివర్తి నాని

విశాలాంధ్ర - చంద్రగిరి: అక్టోబర్ 1వ తేదీన పంపిణీ చేయవలసిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ 100శాతం పూర్తి చేయాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఎన్‌డిఏ కూటమి మండల నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పెంచిన వృద్ధాప్య, వితంతు, చేనేత, కల్లుగీత కార్మికులు, ఒంటరి మహిళలకు, మత్స్యకారులకు, హెచ్ఐవి వ్యాధి గ్రస్తులకు, చర్మకారులకు, హిజ్రాలకు మరియు డప్పు కళాకారులకు అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ సచివాలయ ప్రభుత్వ ఉద్యోగులతో కలిసి ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయవలసిందిగా ఎన్డీఏ కూటమి మండల పార్టీ నాయకులను, కార్యకర్తలను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశించారు. అక్టోబర్ ఒకటవ తేదీన 100శాతం పూర్తి చేయాలని కోరారు. ఎంఎల్ఎ పులివర్తి నాని ఆదేశాల మేరకు మండలంలోని కూటమి నాయకులు సచివాలయ సిబ్బంది తో కలిసి లబ్ధిదారులకు తెల్లవారుజామునుండే పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మండలంలోని 99 శాతం లబ్ధిదారులకు పకడ్బందీగా పెన్షన్లు అందించారు.

విద్యతోనే పేదరిక నిర్మూలన:ఎంపిడివో

విశాలాంధ్ర - బుచ్చి నాయుడు కండ్రిగ : విద్య తోనే పేదరిక నిర్మూలన సాధ్య మంటూ ఇన్ఛార్జి ఎంపీడీవో త్రివిక్రమ్ రావు పేర్కొన్నారు. మండలంలోని పెద్ద పాలివేడు గ్రామంలోని గిరిజన కాలనీలో మంగళవారం పుత్తూరు సంజీవ సింహ ట్రస్ట్ వారు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకములు, ప్యాడ్లు, పెన్సిల్, పెన్ లు వితరణ గా అందించారు,ఈ కార్యక్రమానికి ఎంపీడీవో త్రివిక్రమరావు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి దివాకర్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పిల్లలకు విద్యాసామగ్రి, నోటు పుస్తకములు, ప్యాడ్లు, పెన్సిల్, మరియు పెన్నులు అందించారు. ఈ సందర్భంగా సంజీవ సింహ ట్రస్ట్ చైర్మన్ డిఎస్ వెంకటేశులు మాట్లాడుతూ పేద విద్యార్థులకు, వెనుకబడిన విద్యార్థులకు తన వంతు సహాయం చేస్తూ పిల్లల అభివృద్ధికి నా వంతు సహాయం అందిస్తున్నామన్నారు. అనంతరం డాక్టర్ దివాకర్ మాట్లాడుతూ పేద పిల్లలు ఆరోగ్యంగా ఉంటే చదువులు చురుకుతనం పెరుగుతుం దన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో శు భ్రత కరువవుతుందన్నారు, తల్లిదండ్రులు పిల్లలకు పౌష్టికాహారం అందించి ఆరోగ్యంగా ఉన్నప్పుడే, విద్యార్థులలో శారీర దారుఢ్యం పెరుగుతుంది, విద్యార్థులు మానసిక స్థితి పెరుగుతుందన్నారు, శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే కుటుంబ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలను బాధ్యతగా చదివించాలన్నారు, ముఖ్యముగా ఆడపిల్లలను చదువుకొనే విధంగా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్త ఏఎన్ఎం సుజలమ్మ ఆశ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ వృద్ధుల దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర-కార్వేటినగరం: ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా రాస్ వృద్ధాశ్రమం నందు కార్వేటినగరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుండి డాక్టర్ డి. ఎస్.గోపీనాథ్ ,డాక్టర్ కె. శృతి భాగ్యం,డాక్టర్ పి. శృతి,కత్తిరిపల్లి పి. హెచ్.సి నుండి త్యాగరాజు కవిత, లత, సుమతి ,శిరీష నలిని వీరు వృద్ధాశ్రమ నందు హెల్త్ చెకప్ చేస్తూ,మందులు ఇవ్వడం జరిగింది పండ్లు స్వీటు అన్నదానము ఏర్పాటు చేయడం జరిగింది రాస్ సూపర్వైజర్ ప్రకాష్ ఈ కార్యక్రమంలో కలుసుకోవడం జరుగుతుంది.

పేదల అభివృద్ధి కోసమే సూపర్ సిక్స్ పథకాలు: ఎమ్మెల్యే విజయ్ శ్రీ

విశాలాంధ్ర -ఓజిలి: పేదల అభివృద్ధి కోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలు ప్రవేశ పెట్టారని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మంగళవారం రాచపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఆమె పింఛన్లు పంపిణీ చేశారు, అనంతరం ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు పేదల అభివృద్ధి కోసం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పింఛన్లు పెంచిన ఘనత కూడా నారా చంద్రబాబు నాయుడు దేనని ఆమె తెలిపారు .కూటమి ప్రభుత్వం వంద రోజులు పరిపాలనలో రాష్ట్రం దినదిన అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే విజయ్ శ్రీ పేర్కొన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మా దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు కీర్తిపాటి అర్జున్ రాజు, మైనార్టీ నాయకులు ఎస్. కె ఖలీల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు, విజయ్ భాస్కర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్ ,కనుమూరు గోపాల్ రెడ్డి, ఎద్దుల ధనంజయ రెడ్డి, కంకణాల సత్య వర ప్రసాద్ నాయుడు, సుబ్రమణ్యం రాజు, పురుషోత్తం రాజు ,డాక్టర్ అంకయ్య, బిజెపి నాయకులు రవీంద్ర రాజు, ఫ్రాంక్లిన్, మల్లిరెడ్డి పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి టాపర్‌గా హేమశ్రీ

విశాలాంధ్ర-సత్యవేడు: పదవ తరగతి పరీక్ష ఫలితాలు సంబంధించి రెండోసారి రీవెరిఫికేషన్లో సత్యవేడు మాస్టర్ స్కూలు హైస్కూల్ విద్యార్థి హేమశ్రీ 590 మార్కులు సాధించి నియోజకవర్గంలోనే టాపర్గా నిలిచారు. గత మార్చిలో జరిగిన పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో విద్యార్థి హేమశ్రీకి 584 మార్కులు వచ్చింది. అయితే పదవ తరగతి పరీక్షల్లో ప్రతి సబ్జెక్టు సంబంధించి ప్రశ్నా పత్రానికి సరైన జవాబులు రాసిన మార్పులు ఆశించిన మేరకు రాకపోవడంతో విద్యార్థి హేమశ్రీ రెండోసారి రీవెరిఫికేషన్ కోసం రుసుము చెల్లించారు.ఈ నేపథ్యంలో రీవెరిఫికేషన్ అనంతరం ఆరు మార్కులు పెరగడంతో విద్యార్థి హేమశ్రీ 590 మార్కులు సాధించారు.ఈ నేపథ్యంలో మాస్టర్ స్కూలు అధినేతలు జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి,శ్రీనివాసులు రెడ్డి,ఉపాధ్యాయుల బృందం మంగళవారం టాపర్గా నిలిచిన విద్యార్థి హేమశ్రీని అభినం దించారు.కాగా అత్యధిక మార్కులు సాధించిన విద్యా కుసుమం హేమశ్రీ సత్యవేడు పట్టణంలో భవన నిర్మాణ కార్మికులుగా పని చేస్తున్న తిరుమలయ్య,లలిత దంపతుల కుమార్తెగా ఉపాధ్యాయులు చెప్పారు.

యాంత్రికరణ వ్యవసాయంపై

అవగాహన కలిగి ఉండాలి

సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్ రెడ్డి

విశాలాంధ్ర - బుచ్చి నాయుడు కండ్రిగ : రబీ సీజన్ లో వ్యవసాయ కొనసాగించడానికి యాంత్రికరణ పద్ధతులపై రైతులు అవగాహన కలిగి ఉండాలని శ్రీకాళహస్తి వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్ రమేష్ రెడ్డి రైతులకు సూచనలు ఎందుకు ఇచ్చారు. మండలంలోని పార్లపల్లి, పల్లమాల పంచాయతీ పరిధిలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం వ్యవసాయ శాఖ అధికారి భారతీ ఆధ్వర్యంలో జరిగింది. ఇందులో భాగంగా వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్ రెడ్డి మాట్లాడుతూ నేటి వ్యవసాయంలో యాంత్రీకరణ కార్యక్రమం వివిధ వ్యవసాయ కార్యకలాపాలను సకాలంలో చేపట్టడానికి, సాగు ఖర్చును తగ్గించడానికి, వ్యవసాయ విద్యుత్ లభ్యతను పెంచడానికి, కూలీల కొరతను తగ్గించడానికి, వ్యవసాయంలో యువతను ఆకర్షించడానికి మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేయడానికి వ్యవసాయంలో కీలక పాత్ర పోషిస్తున్నదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాగులో రైతులకు మేలు చేకూర్చే విధంగా వ్యవసాయ పనిముట్లను రైతులకు అందిస్తున్నదన్నారు, వ్యవసాయ యంత్రాలు పనిముట్లు మరియు రైతులకు రాయితీపై అందిస్తున్నది రైతుకు సబ్సిడీ రేటుతో అందించబడుతున్న వివిధ యంత్రాలు ఉపకరణాలు మరియు వాటి అమలు యొక్క విధానం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మార్కెటింగ్ సిబ్బంది, ఉద్యాన వన శాఖ అధికారులు, సిబ్బంది వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డి, టిడిపి నాయకుడు దాము రెడ్డి, మరియు రైతులు పాల్గొన్నారు.

నారాయణలో ముందస్తు దసరా వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం లోని నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం ముందస్తు దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు శరన్నవరాత్రుల్లో అమ్మవారి వేషధారణలో వచ్చి అందరినీ అలరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య మాట్లాడుతూ చెడుపై మంచి విజయం సాధించడానికి ప్రతీకగా దసరా ఉత్సవాలు నిర్వహిస్తారన్నారు. జగన్మాత అయిన దుర్గాదేవి మహిషాసురుడనే రాక్షసుడిని వధించిన సందర్భంగా దేశమంతటా హిందువులు దసరా పండుగ నిర్వహించు కుంటారని ఆయన గుర్తు చేశారు. అనంతరం విద్యార్థులకు దసరా శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం శ్రీనివాసులు, ఆర్ఐసురేష్, ఉపాధ్యాయులు చూడామణి, లత, మల్లిక పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా

ముందస్తు దసరా పండుగ వేడుకలు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి : స్థానిక శ్రీరాం నగర్ కాలనీలోని శ్రీచైతన్య పాఠశాలలో ముందస్తు దసరా పండుగ ఉత్సవాలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. బుధవారం నుంచి సెలవులు కావడంతో శ్రీచైతన్య పాఠశాలలో ముందస్తుగా దసరా- పండుగ ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎ. రూపాదేవి మాట్లాడుతూ దసరా పండుగ ప్రత్యేకతను విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాల ఆవరణ పండుగ వాతావరణం నెలకొంది. దసరా పండుగ ఉత్సవాల్లో భాగంగా బొమ్మల కొలువు పెట్టారు. విద్యార్థినులు నవదుర్గల వేషధా రణతో వచ్చి అందరినీ భక్తి పారవశ్యానికి గురి చేశారు. ఈ సంద ర్భంగా ఏజిఎం సురేష్ మాట్లాడుతూ విజయదశమి చెడు మీద మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగను జరుపుకుంటారని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ సుబ్రమణ్యం, ఇన్చార్జులు కల్పన, వాసంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆదర్శమూర్తి మహాత్మాగాంధీ :మిద్దెల హరి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: జాతిపిత మహాత్మాగాంధీ ఆదర్శమూర్తి అని స్కిమ్స్ కళాశాల అధినేత మిద్దెల హరి అన్నారు. మహాత్మగాంధీ జయంతిని పురస్కరించుకుని శ్రీకాళహస్తీశ్వర ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ సైన్సెస్ లో మంగళవారం 'భారతదేశ స్వాతంత్ర్యం సాధించడంలో మహాత్మా గాంధీ అనుసరించిన నిర్వహణ, వ్యూహాలు' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ మిద్దెల హరి, ప్రిన్సిపాల్ గీతాదేవి, డైరెక్టర్ శ్రీకుమార్, బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. చివరిగా జాతీయగీతంతో కార్యక్రమానికి ముగింపు పలికారు.

దసరా సెలవుల్లో పాఠశాలలు నిర్వహిస్తే చర్యలు చేపట్టండి

- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శశి కుమార్

విశాలాంధ్ర - గూడూరు : దసరా సెలవుల్లో పాఠశాలలు తరగతులు నిర్వహిస్తే విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శశి కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శశి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలకు ప్రకటించిన దసరా సెలవుల్లో తరగతులు నిర్వహించే పాఠశాల పై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం అక్టోబర్ 3 నుంచి అక్టోబర్ 13వ తేదీ వరకు విద్యార్థులకు ప్రభుత్వం సెలవులు ప్రకటించింది అన్నారు. అయితే గూడూరు డివిజన్ లో కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలు ప్రత్యేక తరగతులు పేరిట విద్యార్థులను పాఠశాలకు పిలిచి తరగతులు నిర్వహిస్తున్నా యన్నారు. అలా తరగతులు నిర్వహించే పాఠశాలను వెంటనే తనిఖీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ. ఐ.ఎస్.ఎఫ్ నాయకులు యశ్వంత్ , సాయి భగత్ , తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి గ్రామసభలు

విశాలాంధ్ర - పెనుమూరు : మండల కేంద్రంలోని. పెనుమూరులో నేటి నుండి గ్రామ సభలు నిర్వహిస్తామని ఎంపీడీవో నీలకంఠేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెనుమూరు మండలంలోని చెప్పారపల్లి గుడ్డానపల్లి గుంటుపల్లి కేసీపల్లి కల్వకుంట కావూరువారిపల్లి రామకృష్ణాపురం తాటిపాకలపల్లి చింతపంట తదితర గ్రామపంచాయతీలలో ఉద యం 9:30 గంటలకు ఆయా సచివాలయ సిబ్బంది గ్రామ సభలు నిర్వహిస్తారని తెలిపారు. గ్రామస్తులు వారి సమస్యలను గ్రామ గ్రామసభలలో తెలియజేసి వాటిని పరిష్కరిస్తామని తెలిపారు.

పండగల పింఛన్లు పంపిణీ ఆనందంలో లబ్ధిదారులు

విశాలాంధ్ర - బుచ్చి నాయుడు కండ్రిగ : ప్రజల కోసం అనుక్షణం పరితపించే రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమం మంగళవారం పండగల తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారులు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల లబ్ధిదారులకు ఆనందం కలుగుతున్నది. మండలంలోని 28 పంచాయితీలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఎం సుధాకర్ నాయుడు, తుమ్మల కన్నయ్య నాయుడు లు మాట్లాడుతూ సమాజంలో అన్ని విభాగాల సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. నీర్పాకోట గ్రామంలోని దాసు కాలనీలో వితంతువులకు, వృద్ధులకు, మాజీ సర్పంచ్ భర్త మునిసుబ్బయ్య టిడిపి నాయకులు రాగయ్య సచివాలయం సిబ్బంది పంపిణీ చేశారు

గురువారం నుండి దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి శ్రీ మూలస్థాన ఎల్లమ్మ సోదరి, శక్తి స్వరూపిణి, శ్రీ మిట్ట గంగమ్మ ఆదిపరాశక్తిగా కొలువై చంద్రగిరి గ్రామ పరాశక్తులలో ప్రథమ దేవతగా నిలిచి శ్రీ శక్తి లింగేశ్వర స్వామి పురాణేశ్వరిగా పూజలు అందుకుంటున్న శ్రీ మెట్ట గంగమ్మ దేవి నవరాత్రి మహోత్సవాలు 03.10.24వ తేదీ నుండి 13.10.24వ తేదీ వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త మొక్కల చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. 03.10.24 వ తేదీ నవరాత్రి ఉత్సవంలో భాగంగా ఉదయం 7 గంటలకు అభిషేకం ప్రారంభం అవుతుందన్నారు. గణపతి పూజ కలశస్థాపన అంకురార్పణ ధ్వజారోహణతో ప్రారంభమయ్యే ఈ దేవీ నవరాత్రి మహోత్సవాలకు ముఖ్య అతిథిగా పులివర్తి వెంకట మణి ప్రసాద్(పులివర్తి నాని) హాజరుకానున్నట్లు ఆలయ ధర్మకర్త తెలిపారు. 04వ తేదీ అమ్మవారు మహాలక్ష్మి అలంకరణలో శేష వాహనం, 5వ తేదీ గజలక్ష్మి అలంకరణలో గజవాహనం, 06వ తేదీ అన్నపూర్ణ అలంకరణలో అధికార నందివాహనం, 07వ తేదీ గాయత్రీ అలంకరణలో అశ్వవాహనం, 08 వతేది నారాయణి అలంకరణలో గరుడ వాహనం, 09 వ తేది సరస్వతి అలంకరణలో హంస వాహనం, 10 వ తేదీ రాజరాజేశ్వరి అలంకరణలో సింహ వాహనం, 11 వ తేదీ దుర్గాదేవి అలంకరణలో వ్యాఘ్ర (పులి) నంది వాహనం, 12 వ తేదీ సమీ పూజ, విజయదశమి, 13వ తేది మహిషాసుర మర్దని అలంకరణలో పుష్ప పల్లకి ఉంటుందన్నారు. ఉత్సవ నిర్వాహకులుగా కాపు వీధి సునీల్, ఆలయ ప్రధానార్చకులు సుబ్బు స్వామి, అలంకరణ నిర్వహా అర్చకులు ఉగ్రాణం సుబ్రహ్మణ్యం రెడ్డిలు వ్యవహరిస్తారని తెలిపారు. ఈ దేవీ నవరాత్రి మహోత్సవాలలో భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

రాష్ట్రానికి పరిశ్రమలు ఉపాధి అవకాశాలు చంద్రబాబుతోనే సాధ్యం

ఎమ్మెల్యే డాక్టర్ థామస్

విశాలాంధ్ర - కార్వేటినగరం : రాష్ట్రానికి పరిశ్రమలు ఉపాధి అవకాశాలు చంద్రబాబునాయుడు తోనే సాధ్యమవుతుందని జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ అన్నారు. మంగళవారం మండలంలోని మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి స్వగ్రామం పాదిరికుప్పంలో ఎమ్మెల్యే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే థామస్ మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న వ్యక్తిని పేర్కొన్నారు. 20 29కి కళ్ళ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చడంతో కూటమి ప్రభుత్వంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు . రాష్ట్రంలో ప్రజలంతా కూటమి వైపే ఉన్నారని 164 అసెంబ్లీ స్థానాలను గెలవడం ఇందుకు నిదర్శనం అన్నారు. ఎమ్మెల్యే వెంట వీడి నెల్లూరు జనసేన ఇంచార్జ్ పొన్న యుగంధర్, మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్, జిల్లా తెలుగు యువత కార్యదర్శి బీగా ల రమేష్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దాము, శేషాద్రి, గురు స్వామి, గుండయ్య, టిడిపి నాయకులు హేమంత్ కుమార్ రెడ్డి, దాము, చంగల్ రాయులు, నాగభూషణ్ రెడ్డి వెదరుకుప్పం నాయకుడు మోహన్ మురళి, ఇన్చార్జ్ ఎంపీడీవో లక్ష్మీపతి, కార్యదర్శి సెల్వి, సురేష్ రెడ్డి శోభన్ బాబు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదానం

విశాలాంధ్ర - చిత్తూరు: జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా చిత్తూరు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి లో చిత్తూరు జిల్లా రెడ్ క్రాస్ సంస్థ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో ధనసేకర్, లయ దంపతుల తోపాటు పలువురు సామాజిక స్పృహతో, సేవాభావంతోస్వచ్ఛందం రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్. విజయ్ కుమార్ జిల్లా రెడ్ క్రాస్ మేనేజ్మెంట్ కమిటీ మెంబర్ ప్రముఖ రచయిత్రి యం.ఆర్. అరుణ కుమారి రెడ్ క్రాస్ కార్యదర్శి సహదేవ నాయుడు ఏ.ఓ. గోపిలు రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు.

విత్తన శుద్ధితో తెగుళ్ల నివారణ

విశాలాంధ్ర- సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లోని దామా నెల్లూరు, రామచంద్రగుంట గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిని ఎన్. కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రబీ సీజన్లో విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు షాపుల వద్ద నుంచి రైతులు తప్పనిసరిగా బిల్లులు తీసుకొని పైరు కోసినంతవరకు భద్రపరుచుకోవాలని తెలిపారు. దీనివలన విత్తనం మొలక శాతం నుండి కోసే వరకు ఎటువంటి అవాంతరాలు ఎదురైనా ఉపయోగపడుతుంది. విత్తనాలను శుద్ధి చేయడం ద్వారా విత్తనం ద్వారా వ్యాప్తి చెందే అగ్గి తెగులు పాము పొడతెగులు మరియు ఇతర తెగుళ్లను నివారించుకోవచ్చు, వరి విత్తనాలను ట్రై సైక్లోజోల్ - 0.6 లేదా సూడోమోనాస్ 8 గ్రాములు ఒక కేజీ విత్తనా లకు పట్టించి 24 గంటలు నీటిలో నానబెట్టి తర్వాత మండిగట్టి నారు మడి చల్లినట్లయితే తెగుళ్లను సమర్థవంతంగా నియంత్రణ చేయవచ్చు అని కవిత, వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో - గవాస్కర్, మరియు రైతులు పాల్గొన్నారు.

సాగు కు అవకాశం కల్పించండి

విశాలాంధ్ర-గూడూరు : చిల్లకూరు మండల పరిధిలోని రెట్టపలి గ్రామ పంచాయతీ లోని నక్కల వారి కండ్రిగ లో గత ఇరవై ఏళ్లుగా 23 ఎకరాలు భూమిని ఎస్సీ , ఎస్టీ లు సాగు చేసుకుంటున్నారు. మంగళ వారం గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే సునీల్ కుమార్ ను నక్కల వారి కండ్రిగ గ్రామస్తులు సి.పి. ఐ నాయకులు కలసి వినతి పత్రం అందచేశారు. దీంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి నేనే ఒక రోజు గ్రామానికి వచ్చి పరిశీలించి అర్హులకు న్యాయం చేస్తామని చెప్పార న్నారు.అందుకు గ్రామస్థులు ఎమ్మెల్యే సునీల్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, గూడూరు నియోజక వర్గ కార్యదర్శి శశి కుమార్ , పట్టణ కార్యదర్శి కాలేషా ఏ. ఐ .టి.యు.సి నియోజక వర్గ అధ్యక్షులు ఎంబేటి చంద్రయ్య , తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరి ఏరియా ఆసుపత్రిలో మొదటి పోస్టుమార్టం

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సోమవారం మొదటి పోస్టుమార్టం చేశారు. రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయంతో జయపాల్ నాయుడును వైద్య చికిత్సల కోసం ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చారు. అయితే జయపాల్ నాయుడును పరీక్షించిన సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ అప్పటికే మృతిచెందినట్లు ధృవీకరించారు. దీనిపై డాక్టర్ పి. అరుణ స్పందిస్తూ పోస్టుమార్టం చేయడం కోసం డిసిహెచ్ఎస్ డాక్టర్ ఆనందమూర్తిని సంప్రదించారు. ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించేందుకు అనుమతి, సహకారం కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణకాంత్ ద్వారా పోస్టుమార్టం అసిస్టెంట్ బాలచంద్రను హుటాహుటిన చంద్రగిరికి పంపించారు. దీంతో సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ, డాక్టర్ పి.సస్యశ్రీ ఆధ్వర్యంలో మొదటిసారి జయపాల్ నాయుడు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఇప్పటి వరకు పోస్టుమార్టం కొరకు తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాలకు వెళ్ళాల్సి రావడం, కనీసం 24-36 గంటల సమయం నిరీక్షించాల్సివచ్చేది. ఈ స్థితి నుండి చంద్రగిరిలో పోస్టుమార్టం నిర్వహించడం ద్వారా కేవలం 4 గంటల వ్యవధిలో పోస్టుమార్టం ప్రక్రియ పూర్తి చేసి బాధిత కుటుంబ సభ్యులకు ఇబ్బందులు లేకుండా అప్పగించడం జరిగింది. దశాబ్ద కాలానికి పైగా ఎదురు చూసిన ఏరియా ఆసుపత్రి వైద్య సిబ్బందికి ఎంఎల్ఏ పులివర్తి నాని చొరవతో పోస్టుమార్టం గది ప్రారంభానికి నోచుకున్నది.

సమతుల్య ఆహారంతోనే ఆరోగ్యకర సమాజం

పౌష్టిక ఆహార మాసోత్సవాల ముగింపులో ఎంపీపీ

విశాలాంధ్ర- సత్యవేడు: ప్రతి ఒక్కరు సమతుల్య ఆహారం తీసుకోవడం వల్లే ఆరోగ్యకర సమాజం ఏర్పడుతుందని తిరుపతి జిల్లా సత్యవేడు ఎంపీపీ ప్రతిమ అన్నారు.మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ చెంచులక్ష్మి ఆధ్వర్యంలో పౌష్టిక ఆహార మాసోత్సవాల ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జడ్పిటిసి విజయలక్ష్మి, ఎంపీడీవో చంద్రశేఖర్,ఎంఈఓ రవి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీపీ ప్రతిమ మాట్లాడుతూ శరీరానికి అవసరమైన శక్తి కోసం స్థూల పోషకాలతో కూడిన ఆహారాన్ని అధికంగా తీసుకోవాలన్నారు. (తదనంతరం ఎంపీపీ ప్రతిమ,జడ్పిటిసి విజయలక్ష్మి అధికారులతో కలిసి పౌష్టిక ఆహార స్టాళ్లను సందర్శించి అంగన్వాడి కార్యకర్తలు తయారుచేసిన ఆహార పదార్థాలను రుచి చూశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు శిల్ప,జ్యోతి,యమున హెల్త్ సూపర్వైజర్ నాగజ్యోతి,అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

చెకుముకి పరీక్షల్లో ది స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన చెకుముకి సైన్స్ సంబరాలు-24 పోటీ పరీక్షల్లో ది స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పరీక్షల్లో 8వ తరగతికి చెందిన జి.చేతన, 9వ తరగతికి చెందిన ఎ.భవిత, 10వ తరగతికి చెందిన ఎస్.హాప్స్ అనే విద్యార్థులు జిల్లా స్థాయి పరీక్షలకు అర్హత సాధించారు. ఈ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు పి.విశాల, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

తాహశీల్దారును సన్మానించిన మాజీ సర్పంచ్

విశాలాంధ్ర -పెనుమూరు: మండల కేంద్రంలోని పెనుమూరు. మాజీ సర్పంచి కృష్ణ మూర్తి నాయుడు తాసిల్దారు శ్రావణ్ కుమార్‌ని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని రైతులు పాస్ పుస్తకాలతో కొన్ని ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ తెలిపారు. ఇందులకు తాసిల్దారు స్పందించి రికార్డులు సక్రమంగా ఉంటే రైతులు పాస్ పుస్తకాలకు నమోదు చేసుకుంటే వాటిని పరిశీలించి పాస్ పుస్తకాలను మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టమ నాయుడు మురళి ఎన్ఎస్ నాయుడు హేమాద్రి తులసి రమేష్ రామచంద్ర నాయుడు. హరి యువరాజు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు మాంసాహారం నిషేధం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: గాంధీ జయంతిని పురస్కరించుకుని బుధవారం శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలో మాంసాహారం నిషేధిస్తున్నట్లు కమిషనరు బీఎస్ గిరిబాబు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గాంధీ జయంతి రోజున ఎలాంటి మాంసం విక్రయించకూడదన్నారు. ఈ నిబంధన ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని కమిషనరు గిరిబాబు హెచ్చరించారు. ఇది గమనించి మాంసపు దుకాణం వారు, హోటళ్లు, రెస్టారెంటు నిర్వాహకులు, ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి నగరంలోని బైరాగి పట్టెడ నందు మంగళవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు నరసింహ యాదవ్, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్, క్లస్టర్ ఇంచార్జ్ బి. శ్రీధర్ వర్మ పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి నెల ఒకటో తేదీ పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతున్నదన్నారు. ఇందులో భాగంగా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని వివరించారు. అనంతరం క్లస్టర్ ఇంచార్జ్ బి. శ్రీధర్ వర్మ మాట్లాడుతూ వృద్ధులకు, వితంతువులకు, చేనేత కార్మికులతో పాటు ఒంటరి మహిళలకు, పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని అందించడం జరిగింది అన్నారు. అలాగే శాశ్వత వికలాంగులకు 5000 నుండి 15000 రూపాయలు వరకు పెంచడం జరిగిందని గుర్తు చేశారు. నేటి నుంచి మూడో తేదీ వరకు పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని పెన్షనర్ వద్దకు వెళ్లి పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రాము, భారతి, మనోహర్ ఆచారి, చే ంగయ్య, పాల్గొన్నారు.

శాప్ చైర్మన్ రవినాయుడుకు సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శాప్ చైర్మన్‌గా నియమించబడిన అనిమిని రవి నాయుడును సోమవారం తిరుపతిలో శ్రీకాళహస్తి టీడీపీ నేతలు సన్మానించారు. టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్ నాయుడు ఆధ్వర్యంలో ఈ సన్మానం జరిగింది, ఈ సందర్భంగా ఆయనకు శ్రీకాళహస్తీశ్వరస్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నింఢ్ర సుధాకర్, గుత్తా విజయ నాయుడు, హిమత్ పాల్గొన్నారు.

స్విమ్స్ లో ప్రపంచ హృదయ దినోత్సవం విజయవంతం

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆసుపత్రి ఆధ్వర్యంలో 29.09.2024 వ తేది ఆదివారం ఉదయం 10:00 గంటలకు స్విమ్స్ శ్రీ పద్మావతి ఓ.పి.డి. బ్లాక్ నందు ప్రపంచ హృద్రోగ దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రుయా హాస్పిటల్ కార్డియాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.పి.వి. హరీష్, స్విమ్స్ కార్డియాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డా.శ్రీరామ్, డా. రాజశేఖర్ వర్మ, సీనియర్ రెసిడెంట్స్ డా.రామారావు. డా. ఉపేంద్ర, డా.సాయి సురేష్ హాజర య్యారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రుయా హాస్పిటల్ కార్డియాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. పి.వి.హరీష్ మాట్లాడుతూ..ఈ సంవత్సరం సెప్టెంబర్ 29 వ తేదీన ప్రపంచ హృద్రోగ దినోత్సవంగా జరుపుకుంటారని అలాగే ఈ సంవత్సరం ప్రపంచ హృద్రోగ దినోత్సవం నినాదం యూస్ హార్ట్ ఫర్ యాక్షన్ అన్న నినాదంతో ప్రజలందరూ తమ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడం కాకుండా ప్రక్క మనిషి గుండెను కూడా ఆరోగ్యవంతంగా ఉంచుకునేలా చొరవ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్విమ్స్ వైద్యులు మాట్లాడుతూ... ప్రస్తుతం నేటి ఆధునిక సమాజంలో గుండె జబ్బుల బారిన పడుతున్న రోగులు నానాటికీ అధికమవుతున్నాయి, దీనికి ప్రధాన కారణం వారి ఆహారపు అలవాట్లు అని, అదే విధంగా వ్యాయామం లేకపోవడం వలన, పొగాకు ఉత్పత్తులకు బానిసవ్వడం, గుండె జబ్బుల పట్ల అప్రమత్తంతో వ్యవహరించి, వైద్యనిపుణులను సంప్రదిస్తూ సరైన మందులు వాడటం ద్వారా గుండె జబ్బులను నియంత్రించవచ్చునని, అలాగే గర్భంతో ఉన్నవారు అత్యంత జాగ్రత్తగా మెలగాలని, ఇప్పుడు చిన్న పిల్లలు సైతం గుండె జబ్బుల బారిన పడుతున్నారు, దాని వల్ల ప్రాణాలు సైతం కోల్పోతున్నారని అందువల్ల గుండె జబ్బులను ముందుగా గుర్తించి చికిత్స ద్వారా ప్రాణాలు కాపాడుకోవచ్చు అని తెలిపారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన వారికి గుండె జబ్బులు పై అవగాహన కల్పించి వారు వెలిబుచ్చిన సందేహాలను నివృత్తి చేసి గుండె జబ్బులు అవగాహన అనే అంశంపై ముద్రించిన కరపత్రాలు చేసి, అనంతరం పేషెంట్స్ కు పండ్లు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో స్విమ్స్ కార్డియాలజీ విభాగం వైద్యులు ఇతర విభాగాధిపతులు పేషెంట్లు, వారి సహాయకులు నర్సింగ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడి కేంద్రాలకు వితరణ అందించిన దాతలు

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేర్ అర్బన్ ఐసిడిఎస్ సెక్టార్‌లో ఉన్న 20 అంగన్వాడి కేంద్రాలకు పట్టణానికి చెందిన సామాజిక సేవాదాత శ్రీపురం సీతారామయ్య, నాగమణి చారిటబుల్ ట్రస్ట్ మరియు రత్న బయో లైఫ్ సంయుక్తంగా పట్టణంలో గల గాంధీనగర్ అంగన్వాడి కేంద్రం నందు 20 సెంటర్లకు వితరణ అందజేశారు. ఈ కార్యక్రమానికి ఐ సి డి ఎస్, సిడిపిఒ, ఇందిర ప్రియదర్శిని, సూపర్వైజర్ నజ్మా ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా సిడిపిఒ ఇందిర ప్రియదర్శిని మాట్లాడుతూ సీతారామయ్య నాగమణి, చారిటబుల్ ట్రస్ట్ మరియు రత్న బయో లైఫ్ వారి తరఫున 20 అంగన్వాడి సెంటర్లకు 20 ప్రెజర్ కుక్కర్లు, 20 వాటర్ క్యాన్లు, 20 మ్యాట్లు , ప్రముఖ దాత సీతారామయ్య కుటుంబ సభ్యులు ప్రవీణ్, శ్రీవల్లి, పద్మజ, నరేంద్ర చేతుల మీదుగా అందించారన్నారు. దాత సీతారామయ్య మాట్లాడుతూ గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు అందించామని , భవిష్యత్తులో కూడా మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మరెన్నో సేవా కార్యక్రమాలు అందించడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. మనిషి జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్న వాటిని పక్కన పెట్టి మానవసేవే మాధవ సేవ అన్నట్లు సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలమనేర్ అర్బన్ సెక్టార్ లోని 20 మంది అంగనవాడి వర్కర్లు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు వెంటే రాష్ట్ర ప్రజలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : మేజర్ పంచాయతీ కార్వేటినగరంలోని జీడి నెల్లూరు నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షులు మేళం రవి యాదవ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ వృద్ధులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల లోఇచ్చిన హామీని నెరవేర్చడంతో పేద బడుగు బలహీనప్రజలంతా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. అదేవిధంగా సి డి కండిగలో దాసరి గణేష్ ఆధ్వర్యంలో, కొల్లగుంటలో పవన్, బీగల రమేష్, సోమశేఖర్ యాదవ్, ధనంజయరాజు ఆధ్వర్యంలో పెన్షన్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జగన్నాథం, నరేష్, చంద్రమౌళి రెడ్డి పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: దివంగత మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం ఈనెల 2వ తేదీ గాంధీ జయంతి సందర్భంగా బుధవారం పట్టణంలోని గాంధీవీధిలో ఎంజీఎం ఆస్పత్రి వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు కాసరం రమేష్ తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ శిబిరం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ప్రారంభిస్తారని కాసరం రమేష్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆయన కోరారు.

బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు

విశాలాంధ్ర - కార్వేటి నగరం : కార్వేటి నగరంలోనే గ్రామ దేవత అయిన శ్రీ బంగారం ఆలయంలో మంగళవారం ఉదయం అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో అలంక రించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుండి ఆలయం వద్ద పొంగల్ లు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కుబడులు తీర్చు కున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కే ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కార్యదర్శి చంద్రశేఖర్, భక్తులు పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ టాలెంటెడ్

జిల్లా పరీక్షకు ఎంపికైన మున్సిపల్ స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర - పుంగనూరు: జన విజ్ఞాన వేదిక వాలంటీర్లు పి సుశీలమ్మ బి హేమలత ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంటెడ్ పరీక్షలు మంగళవారం రోజున నిర్వహించడం జరిగింది ఈ పరీక్షల్లో కొత్త ఇండ్లు మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో కె సాయి శ్రీనిస్ కె హనీష్ రెడ్డి ఎస్ షాకీబ్ ముగ్గురు విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ సాధించడంతో జన విజ్ఞాన వేదిక వాలంటీర్లు జిల్లా స్థాయి పరీక్షలకు ఎంపిక చేయడం జరిగింది జిల్లా పరీక్షలకు ఎంపిక కావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం విద్యా ర్థులను సన్మానించి వారికి బహుమతులు ప్రధానం చేస్తూ సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గూడూరు పల్లె జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మహేష్ పాల్గొనడం జరిగింది.

విశాఖ ఉక్కు ప్రైవేట్ పరాన్ని టిడిపి , జనసేన అడ్డుకోవాలి

చిత్తూరు జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్ .నాగరాజు డిమాండ్

విశాలాంధ్ర – చిత్తూరు: విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటుపరం చేయకూడదని ఏఐటీయూసీ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు మంగళవారం చిత్తూరు లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద సిపిఐ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు ,సిపిఐ నగర కార్యదర్శి వి.సి గోపీనాథ్, నగర కార్యదర్శి దాసరి చంద్ర ,మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి కె విజయ్ గౌరీ లు మాట్లాడుతూ ఎంతోమంది ప్రాణ త్యాగాలు కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యే విశాఖ ఉక్కు ఆంధ్రులకు అనే నినాదంతో తన పదవిని కూడా త్యాగం చేసిన ఫలితంగా విశాఖ ఉక్కు ఏర్పడిందని. విశాఖ స్టీల్ లాభాల బాటలో నడుస్తున్న కేంద్ర ప్రభుత్వం బడా పెట్టుబడిదారులకు ఆదాని అంబానీలకు కట్టబెట్టడానికి చూస్తున్నదని, దీన్ని వ్యతిరేకించాల్సిన బాధ్యత టిడిపి జనసేన ప్రభుత్వానికి ఉందన్నారు .విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటుపరం చేయకుండా టీడీపీ జనసేన అడ్డుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు .విశాఖ స్టీల్ ను ప్రైవేటీకరణ ఆపకపోతే కార్మిక సంఘాలు, వామపక్ష పార్టీలు ప్రజా సంఘాలు అడ్డుకుంటామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి ఆరుముగం రెడ్డి, కే రమాదేవి,ఎం విజయకుమార్, పి రఘు , ఎ జమీలబి, బి.కుమారి, పి.కవిత, యస్.రమేష్ బాబు, చంద్రయ్య ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి అశ్వీయ కిడ్నాప్ కేసులో
పోలీసులకు సవాల్ విసురుతున్న కిడ్నాపర్లు

విశాలాంధ్ర పుంగనూరు: పట్టణంలోని ఉబేదుల్ల కాంపౌండ్ లో వివాసమున్న అజమతుల్లా ఫైనాన్స్ వ్యాపారి కుమార్తె అస్వియా 7 ఆదివారం రాత్రి కిడ్నాప్ అయిన విషయం పాఠకులకు విధితమే 48 గంటలుగా 11 బృందాలతో అన్ని కోణాల్లో జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ నేతృత్వంలో స్వయపరివేక్షణ లో పోలీసులు దర్యాప్తు చేపడుతున్న చిన్నారి అస్వియా జాడ కాన రాలేదు పట్టణమంతా పోలీస్ అదుపులో ఉంచుకొని జల్లెడ పట్టి గాలింపు చర్యలు చేపడుతున్న పాపను గుర్తించలేకపోయారు స్థానిక మున్సిపల్ చైర్మన్ హలీం భాష నేతృత్వంలో పట్టణ యూత్ మున్సిపల్ సిబ్బంది ద్వారా డాగ్ స్క్వాడ్ గుర్తించిన ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు అయినాను పాప జాడ కాన రాలేదు దీంతో కిడ్నాపర్లు పోలీసులకు సవాలు విసురుతున్నారు చిన్నారి కుటుంబంలో మాత్రం విషాదఛాయలు అలుముకున్నాయి జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ మాట్లాడుతూ చిన్నారిని కిడ్నాప్ చేసిన కిడ్నాపర్లను కచ్చితంగా పట్టుకొని ఈ కేసును ఛేదించి పాపను తల్లిదండ్రులకు అప్పగిస్తామన్నారు.

యానాది భూములు పరిశీలించిన జెసి

విశాలాంధ్ర- చౌడేపల్లి : చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యా దరి యానాదుల భూములను పరిశీలించారు. దిగువపల్లి పంచాయతీ ఆర్ఆర్ కాలనీకి చెందిన 22 మంది లబ్ధిదారులకు 2008లో వ్యవసాయ డీకేటీ పట్టాలు ఇచ్చారు. అయితే ఆ భూములు పక్కనే ఎకో టూరిజం శాఖకు రెవిన్యూ వారు కొంత భూమిని అప్పగించారు. ఈ క్రమంలో 2008లో డీకేటీ పట్టాలు కలిగిన యానాదులు సెప్టెంబర్ 30న చిత్తూరు కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా తమ భూములను స్వాధీన పరచాలని కోరుతూ ఫిర్యాదులు చేశారు. దీంతో జాయింట్ కలెక్టర్ విద్యాదరి భూములను పరిశీలించారు. 2008లో పట్టాలున్న వారందరికీ భూములు పరిశీలించి అందజేయాలని తహసిల్దార్ హనుమంతు నాయక్ ఆమె ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా గట్టువారిపల్లిని ఆమె సందర్శించారు. అక్కడున్న యానాదుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. వారిలో పలువురికి ఆధార్ కార్డులు లేకపోవడంతో ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు అందలేదని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. త్వరలో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్ విద్యా దారి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ భారతి రెవెన్యూ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

శ్రీవారి గరుడ సేవకు విచ్చేసే
భక్తుల సౌకర్యాలపై సమీక్షించిన అదనపు ఈవో

విశాలాంధ్ర – తిరుమల కల్చరల్ : తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా అక్టోబరు 8న జరిగే గరుడసేవకు లక్షలాదిగా విచ్చేసే భక్తులపై ప్రత్యేక దృష్టి సారించి ఏర్పాట్లు చేయాలని టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి అధికారులను ఆదేశించారు. తిరుమల గోకులం విశ్రాంతి భవనంలో మంగళవారం సాయంత్రం అదనపు ఈవో గరుడ సేవ ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా వాహనముల ముందు ప్రదర్శించే వివిధ రాష్ట్రాలకు చెందిన సాంస్కృతిక బృందాల ప్రదర్శనలకు సంబంధించిన వీడియోను అదనపు ఈఓ పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.తర్వాత ఆయన అన్నప్రసాదం విభాగం రూపొందించిన నాలుగు మాడ వీధులలో అన్న ప్రసాద వితరణకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను కూడా అధ్యయనం చేశారు. ఇందులో అన్నప్రసాదాల తయారీ, పంపిణీ మార్గాలు మరియు గ్యాలరీలలో ఉన్న భక్తులకు సజావుగా అన్నప్రసాదాలు పంపిణీ అయ్యేలా ఇతర విభాగాలతో సమన్వయం చేయడం వంటివి ఉన్నాయి. ఈ సమావేశంలో రవాణా శాఖ జీఎం శేషారెడ్డి, డిప్యూటీ ఈవోలు రాజేంద్ర, ఆశాజ్యోతి, హెచ్‌డీపీపీ, విజిలెన్స్ తదితర అధికారులు పాల్గొన్నారు.

శాప్ చైర్మన్‌కు ముక్కంటి ప్రసాదాలు

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శాప్ ఛైర్మన్‌గా నియమితులైన అనిమిని రవి నాయుడుని తిరుపతి పార్లమెంట్ యస్.టి.సెల్.అధ్యక్షులు. యం.సుబ్బయ్య మర్యాద పూర్వకంగా కలిసి, దుశ్శాలతో సత్కరించి ముక్కంటి తీర్థప్ర సాదాలు అందించారు. ఈ సందర్భంగా రవి నాయుడు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం అన్ని విధాలుగా క్రీడాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేసినట్టు సుబ్బయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ షాకీర్ ఆలీ, పట్టణ మైనారిటీ అధ్యక్షులు షేక్.షఫీ, తదితరులు పాల్గొన్నారు.

లక్ష గోవులు సమకూరుస్తాం-సొంత డెయిరీ ఏర్పాటు చేయండి

- టీటీడీకి రామచంద్ర యాదవ్ సూచన

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల పరిరక్షణ పాదయాత్ర ముగింపులో సంచలన ప్రకటనరోజుకి 30 టన్నుల నెయ్యి తయారీకి కీలక సూచనలు 10 వేల మందికి ఉపాధి కల్పించే ప్రణాళిక సూచన బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ సంచలన ప్రకటన చేశారుతిరుమలలో సొంత డెయిరీ ఏర్పాటు చేసి, సొంతంగా నెయ్యి తయారీకి తన వంతుగా భారీసాయం ప్రకటించడంతో పాటూ ఓ పెద్ద బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు వందలాది మంది భక్తులతో కలిసి ఆయన చేపట్టిన తిరుమల పరిరక్షణ పాదయాత్ర" మంగళవారం ఉదయం స్వామి దర్శనంతో ముగిసింది ఈ సందర్భంగా తిరుమలలో విలేఖరులతో కీలక ప్రకటన చేశారు లడ్డూ ప్రసాదం తయారీలో స్వామివారికి పూజల్లో వినియోగించే నెయ్యి సొంతంగా తయారీ కోసం సూచనలు చేశారు వేయి గోవులు ఇస్తా లక్ష గోవులు సమీకరిస్తా కోట్లాది మంది భక్తులు వేల కోట్ల ఆస్తులు ఉన్న తిరుమల పుణ్యక్షేత్రంలో సొంతంగా డెయిరీ లేకపోవడం వల్లనే ఈ సమస్యలు వస్తున్నాయి లడ్డు ప్రసాదం సహా, పూజా నెయ్యి కూడా అపవిత్రం అవుతుంది. అందుకే సొంత డెయిరీ ఏర్పాటు చేయాలని సూచించారు.

చిత్తూరు ఆర్డీవోగా శ్రీనివాసులు

విశాలాంధ్ర -చిత్తూరు : చిత్తూరు డివిజన్ ఆర్డీవోగా శ్రీనివాసులు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. నెల్లూరు తెలుగు గంగ ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా ఉన్న శ్రీనివాసులను చిత్తూరు ఆర్డీవోగా ప్రభుత్వం బదిలీ చేసింది. దీంతో ఆయన మంగళవారం చిత్తూరు ఆర్డీవో కార్యాలయంలో పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి, ముఖ్యంగా రెవెన్యూ సమస్యల పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

బెస్ట్ గోల్ కీపర్ గా శ్రీ చైతన్య చిల్డ్రన్స్ అకాడమీ విద్యార్థి

విశాలాంధ్ర - చంద్రగిరి: ఉమ్మడి గుంటూరు జిల్లా (పల్నాడు జిల్లా) వినుకొండ పట్టణంలో సెప్టెంబర్ 28, 29 తేదీలలో జరిగిన అండర్-17 ఫుట్బాల్ పోటీలలో తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, చంద్రగిరి కి చెందిన శ్రీ చైతన్య చిల్డ్రన్స్ అకాడమీ పదవ తరగతి విద్యార్థి బి.విష్ణువర్ధన్ ఫుట్బాల్ పోటీలలో 13 జిల్లాలకు సంబంధించి బెస్ట్ గోల్ కీపర్ అవార్డు పొందాడు. శ్రీ చైతన్య చిల్డ్రన్స్ అకాడమీ కరస్పాండెంట్ బి.వి కృష్ణారెడ్డి మరియు ప్రిన్సిపాల్ సురేష్ విష్ణువర్ధన్ ను అభినందించారు.

అలిపిరి నుంచి నడక మార్గంలో
తిరుమలకు డిప్యూటీ సీఎం పవన్

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ప్రాయశ్చిత్త దీక్ష విరమించేందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంగళవారం సాయంత్రం తిరుమలకు బయల్దేరారు. అలిపిరి పాదాల మండపం వద్ద పూజలు చేసిన అనంతరం కాలినడకన తిరుమలకు పయనమయ్యారు. పవన్ కళ్యాణ్ రాకతో కూటమి నేతలు, జనసేన కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. దీంతో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం పవన్ కళ్యాణ్.. శ్రీవారిని దర్శించుకుని ప్రాయశ్చిత్త దీక్ష విరమిస్తారు. అనంతరం అన్న ప్రసాద కేంద్రాన్ని పరిశీలించ నున్నారు. పవన్ కళ్యాణ్ దీక్ష విరమణ నేపథ్యంలో 30న రాష్ట్రంలోని అన్ని ఆలయాల్లో దీపాలు వెలిగించారు. అక్టోబర్ 1న 'ఓం నమో నారాయణాయ' అనే మంత్రాన్ని ఆలయాలు, యోగ కేంద్రాల్లో పఠించాలని పార్టీ శ్రేణులకు జనసేన అధిష్ఠానం సూచించింది.